మరో ఆటో డ్రైవర్ ఆత్మహత్య

- జనగామ జిల్లా దేవరుప్పలలో ఘటన
- మృతుడు యూత్ కాంగ్రెస్ నాయకుడు

నరేశ్ (ఫైల్)

దేవరుప్పుల, మార్చి 16 : ఆర్థిక ఇబ్బందులకు మరో ఆటో డ్రైవర్ బలైన ఘటన జనగామ జిల్లా కామారెడ్డిగూడెంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన పులిపంపుల నరేశ్ (30) పదేండ్లుగా ఆటో నడుపుతున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆటోలకు గిరాకీలు తగ్గాయి. ఈ క్రమంలో నరేశ్ ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డాయి. దీంతో మనస్తాపానికి గురై శనివారం రాత్రి ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని స్థానికులు తెలిపారు. నరేశ్ యూత్ కాంగ్రెస్ నాయకుడిగా పని చేస్తున్నాడు. ఇతడికి భార్య విజయ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం చీమన్‌పల్లిలో కురిసిన వడగండ్లు

వడగండ్ల వాన

- భారీగా దెబ్బతిన్న పంటలు

వీర్నపల్లి/సిరికొండ, మార్చి 16: రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్ జిల్లాల్లో శనివారం వడగండ్ల వాన కురిసింది.చాలాచోట్ల పంటలు దెబ్బతిన్నట్టు రైతులు పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలం అడవిపదిర, వన్‌పల్లి, గర్జనపల్లి, మద్దిమల్లలో వడగండ్ల వాన సుమారు గంటపాటు ఏకధాటిగా కురిసింది. నిజామాబాద్ జిల్లా సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి, డిచ్‌పల్లి తదితర మండలాల్లో వడగండ్లు కురిశాయి. వడగండ్ల వాన సృష్టించిన బీభత్సానికి కోతకొచ్చిన వరి నేలవాలింది. రాళ్ల వాన ధాటికి ధాన్యం గింజలు రాలిపోయాయి. చేతికొచ్చిన పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షానికి నష్టపోయిన తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

404 పోస్టులు నింపలె!

- అర్హులైన అభ్యర్థులు లేకనే ఆ పోస్టులు మిగిలాయట!
- అభ్యర్థులు ఆందోళనకు దిగుతున్నా స్పందించని ప్రభుత్వం

ట్రిబ్ చేపట్టిన నియామకాలు

పోసు	నోటిఫైడ్	నింపినవి	నింపనవి
డిగ్రీ గురుకులాల్లోని డీఎల్, పీడీ, లైబ్రేరియన్	793	740	53
జూనియర్ కాలేజీల్లో జేఎల్, పీడీ, లైబ్రేరియన్	1924	1898	26
పీజీటీ (పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్)	1276	1255	21
టీజీటీ (ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్)	4006	3718	288
స్కూల్ లైబ్రేరియన్	434	418	16
స్కూల్ ఫిజికల్ డైరెక్టర్	275	275	0
మొత్తం	8,708	8,304	404

హైదరాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాల్లోని అన్ని క్యాటగిరీల్లో కలిపి నోటిఫై చేసిన పోస్టుల్లో ఏకంగా 404 పోస్టులను ట్రిబ్ నింపలేదు. వీటిలో పలు పోస్టులకు అర్హులైన అభ్యర్థులే లేరని సమాధానమిస్తున్నది. ఇప్పుడు భర్తీ చేసిన పోస్టుల్లోనూ సగానికిపైగా ఖాళీ అయ్యే అవకాశమున్నదని తెలుస్తున్నది. అందుకు ప్రధాన కారణం డీఎల్, జేఎల్, పీజీటీ పోస్టులకు కామన్ పేపర్ పెట్టినా డీసెండింగ్ ఆర్డర్ పాటించకపోవడం ఒకటయితే, రిలింక్విష్మెంట్ ఆప్షన్‌ను అమలు చేయడం మరొకటని అర్థమవుతున్నది.ఆనిబంధనలు అమలు చేయాలని అభ్యర్థులు పట్టుబడుతున్నా, ప్రభుత్వ నిర్ణయమే ఫైనల్ అంటూ ట్రిబ్ వెల్లడిస్తున్నది. రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రభుత్వం గురుకుల పోస్టులను పూర్తిగా భర్తీ చేయకుండా వెకెన్సీలను చూపి మళ్లీ నోటిఫికేషన్ ఇవ్వాలని చూస్తున్నదనే అభ్యర్థుల వాదనకు ఇది బలం చేకూరుతున్నది. టీఎస్‌పీఎస్సీ జేఎల్ రిజల్ట్ వస్తే గురుకులాల్లో ఖాళీల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది.

9,210 పోస్టులకు..

రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో తొమ్మిది క్యాటగిరీల్లో పీజీటీ 1,276, టీజీటీ 4,020, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్ 2,876, టీజీటీ స్కూల్ లైబ్రేరియన్ 434, స్కూల్ ఫిజికల్ డైరెక్టర్ 275, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ 226, మ్యూజిక్ టీచర్ 124 పోస్టులు.. ఇలా మొత్తం 9,210 పోస్టుల భర్తీకి ట్రిబ్ గత ఆగస్టులోనే రాత పరీక్షను నిర్వహించింది. అందులో కోర్టు కేసుల నేపథ్యంలో మ్యూజిక్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పోస్టులను మినహాయించి మిగతా పోస్టుల భర్తీని చేపట్టింది. వాటిని కూడా బ్యాక్‌లాగ్ లేకుండా భర్తీ చేయకపోవడం గమనార్హం.

పలు పోస్టులకు అర్హులే లేరంట..

నోటిఫైడ్ చేసిన 8,708 పోస్టుల్లో 8,304 పోస్టులనే ట్రిబ్ నింపింది. 404 పోస్టులను మాత్రం భర్తీ చేయలేదు. అందుకు ఆయా పోస్టులకు అర్హులైన అభ్యర్థులు లేరని ట్రిబ్ చెప్తున్నది. డిగ్రీ కాలేజీల్లోని ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు 39 నోటిఫైడ్ చేశారు. అందులో 25 పోస్టులకే అభ్యర్థులను ఎంపిక చేశారు. జూనియర్ కాలేజీల్లోని ఉర్దూ లెక్చరర్ 50 పోస్టులకుగాను 1:2 జాబితాలోకి వచ్చిన వాళ్లు 59 మంది కాగా, 1:1 జాబితాలో 27 మంది అభ్యర్థులే ఎంపిక చేశారు. టీజీటీ ఊర్దూలో 120 పోస్టులకుగాను 1:2లో వెరిఫికేషన్‌కు 100 మంది జాబితానే ప్రకటించారు. అందులో 49 మందికి అపాయింట్‌మెంట్ ఇచ్చారు. ఇదే తరహాలో జేఎల్ బొటానీలో 204 పోస్టులు ఉండగా, 160 పోస్టులనే నింపారు.మిగిలిన పోస్టులు వెకెన్సీ పెట్టారు.

భారీగానే పోస్టులు మళ్లీ ఖాళీ..

డీఎల్, జేఎల్ పరీక్షకు, పీజీటీ పోస్టులకు సమాన విద్యార్హతలున్నాయి. రాత పరీక్షలో జనరల్ సైన్స్ పేపర్‌ను కామన్‌గా పెట్టారు. ఉద్యోగ ఎంపికలో ఈ పేపరే ప్రధానపాత్ర పోషించేది. జేఎల్, పీజీటీ పోస్టులకు జీఎస్, మెథాడాలజీ తదితర అన్ని పేపర్లను కామన్‌గానే పెట్టారు. రాతపరీక్ష మార్కులు జేఎల్, పీజీటీ పోస్టులకు సమానమే. అంటే జేఎల్ పోస్టుకు ఎంపికైన ప్రతి అభ్యర్థి పీజీటీ పోస్టుకు సైతం ఎంపికైనట్లే. డెమో మార్కుల్లో తేడా వచ్చినా అతి స్వల్పమనే చెప్పాలి. కామన్ పేపర్ ఉండటం వల్లే ఈ సారి ఫలితాల్లో మూడువేల మందికిపైగా అభ్యర్థులు ఒకటికి మించి పోస్టులకు ఎంపికయ్యారు.

డిసెండింగ్ ఆర్డర్ లేకపోవడం వల్లే..

తొలుత పీజీటీ, ఆ తర్వాత డీఎల్, జేఎల్, టీజీటీ పోస్టుల భర్తీని ట్రిబ్ నిర్వహించింది. రాత పరీక్ష మార్కుల ఆధారంగా 1:2 నిష్పత్తిలో అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. ఆ జాబితాలోని అభ్యర్థుల సర్టిఫికెట్లు, అర్హతలను పరిశీలించి పోస్టులను భర్తీ చేసింది. చాలా మంది అభ్యర్థులు తొలుత పీజీటీ నియామక పత్రాలను, తర్వాత డీఎల్, ఆపై జేఎల్ నియామక పత్రాలను అందుకున్నారు. ఇప్పుడు వారందరూ ఏదో ఒక పోస్టును మాత్రమే ఎంపిక చేసుకోవాల్సిందే. అప్పుడు భర్తీ 8,304 పోస్టుల్లోనూ దాదాపు 3 వేలకుపైగా పోస్టులు మళ్లీ ఖాళీగా మారడం ఖాయంగా కనిపిస్తున్నది. డిసెండింగ్ ఆర్డర్‌లో అంటే డీఎల్, జేఎల్, పీజీటీ, టీజీటీ క్రమంలో పోస్టుల భర్తీని చేపట్టి ఉంటే ప్రస్తుతం ఈ దుస్థితి ఏర్పడి ఉండేది కాదు.

వెయిటింగ్ జాబితా లేకపోవడమూ..

ఒక అభ్యర్థి ఉద్యోగంలో జాయినై మధ్యలో వదిలిపెడితే ఆ ఉద్యోగాన్ని బ్యాక్‌లాగ్ పోస్టుల జాబితాలో వేయాలని, నాన్ జాయినింగ్ పోస్టులను బ్యాక్‌లాగ్ జాబితాలో వేయకూడదని, తదుపరి మెరిట్ అభ్యర్థికి ఆ పోస్టును కేటాయించాలని సుప్రీంకోర్టు అనేక తీర్పులు వెలువరించింది. ఇటీవల నింపిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, గురుకుల ప్రిన్సిపాల్స్, లైన్‌మెన్ పోస్టుల భర్తీనే ఉదాహరణ. ఈ వెయిటింగ్ జాబితాను అమలు చేయడం వల్ల అభ్యర్థులు జాయిన్ కానీ పోస్టులను తదుపరి మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థులతో నింపే అవకాశముంది. ఫలితంగా బ్యాక్‌లాగ్‌లు లేకుండా నోటిఫికేషన్‌లో జారీ చేసిన పోస్టులన్నింటినీ నింపేయవచ్చు. కానీ, ట్రిబ్ మాత్రం నోటిఫికేషన్‌లోని పేరా 5(1)లో జీవో 81, 1997 ప్రకారం వెయిటింగ్ లిస్టు విధానం లేదని తేల్చిచెప్పింది. భర్తీ కాని, అభ్యర్థులు జాయినింగ్ కాని ఖాళీలను క్యారిఫార్వర్డ్ చేసి రాబోయే నోటిఫికేషన్ ద్వారా నింపుతామని వెల్లడించింది.

ప్రభుత్వ స్వార్థపూరిత కుట్ర ఫలితంగానే..?

కాంగ్రెస్ ప్రభుత్వ స్వార్థపూరిత కుట్ర ఫలితంగానే ఇప్పుడు తాము నష్టపోతున్నామని గురుకుల అభ్యర్థులు నిప్పులు చెరుగుతున్నారు. ప్రభుత్వ వైఖరిపై నిరసన తెలుపుతూ బాధిత అభ్యర్థులు ధర్నాలకు దిగుతున్నారు. నియామక పత్రాలను అందించి ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసం తమను కాంగ్రెస్ సర్కార్ ఆగం చేసిందని వాపోతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, బ్యాక్‌లాగ్‌లు లేకుండా చూసి తమకు న్యాయం చేయాలని 1:2 మెరిట్ జాబితాలో ఉన్న అభ్యర్థులు కోరుతున్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని, లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ సర్కార్‌కు చెప్తున్నామని హెచ్చరిస్తున్నారు.

'పది' ప్రశ్నపత్రాలపై హాల్‌టికెట్ నంబర్లు

- ప్రతి పేజీపై రాయాలని ఎస్సెస్సీబోర్డు ఆదేశాలు
- తారుమారుకాకుండా నిర్ణయం

హైదరాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): పదో తరగతి వార్షిక పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభంకానుండగా, ఏప్రిల్ 2న ముగుస్తాయి. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12 :30 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. అయితే, కాపీయింగ్ నివారణకు అధికారులు కీలకనిర్ణయం తీసుకొన్నారు. విద్యార్థికి ప్రశ్నపత్రమివ్వగానే ప్రతి పేజీపై తన హాల్‌టికెట్‌నంబర్‌ను రాయాల్సి ఉంటుంది. ప్రశ్నపత్రాలు తారుమారు కాకుండా ఉండటంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇక విద్యార్థులు, సిబ్బంది పరీక్ష ముగిసే వరకు పరీక్ష కేంద్రాలను విడిచి బయటికెళ్లరాదని ఆదేశించారు. విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, పెన్, పెన్సిల్, స్కేల్, షార్ప్‌నర్, ఎరేజర్, జామెట్రీ పరికరాలను అనుమతిస్తారు. సెల్‌ఫోన్లు సహా ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలను తీసుకెళ్లడం పూర్తిగా నిషేధం. విద్యార్థులు కాపీయింగ్‌కు పాల్పడితే డిబార్ చేస్తారు. ఇందులో సిబ్బంది పాత్ర ఉంటే వారిపై యాక్ట్ -25, 1997 సీసీఏ రూల్స్ ప్రకారం చర్యలుంటాయని ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు హెచ్చరించారు.

పరీక్షల వివరాలు

పరీక్షాకేంద్రాలు	2,676
మొత్తం విద్యార్థులు	5,08,385
బాలికలు	2,50,433
బాలికలు	2,57,952
ఇన్విజిలేటర్లు	30,000
కంట్రోల్ రూం నెంబర్	040,23230942
ఫ్లయింగ్ స్క్వాడ్స్	144

			26.Crime No: 243/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar	U/S 341,506 r/w 34 IPC Wrongfully restraining any person, criminal intimidation			
			27.Crime No:232/2017 PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar	U/S 420 IPC Cheating			
			28.Crime No:103/2016 PS Kothur now at PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar	U/S 447, 427, 504, 506 r/w 109 IPC Criminal trespass, mischief, insult intended to provoke breach of the peace, criminal intimidation			
			29.Crime No:50/2016 PS Kothur now at PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar	U/S 447, 323, 506 r/w 34 IPC Mischief, voluntarily causing hurt, criminal intimidation			
			30.128/2012 PS Kothur now at PS Nandigama, Ranga Reddy District Hon'ble Prl.J.F.C.M Shadnagar	U/S 447,427 IPC Criminal trespass mischief.			

*In the case of election to Council of States or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

Sd/- Signature of the officer bearer of the Political Party
Name and Designation : **SOMA BHARATH KUMAR**
: **GENERAL SECRETARY**
Bharat Rashtra Samithi
Telangana Bhavan, Road No: 10,
Banjara Hills, Hyderabad-500034

పూర్తిగా సర్కారు మీదే ఆధారపడొద్దు

అవకాశాల మేరకే ప్రభుత్వ ఆర్డర్లు

- ధర్నాలు చేయొద్దు
- సెప్టెంబర్ వరకు బకాయిల చెల్లింపునకు చర్యలు
- చేనేత జౌళి శాఖ సంచాలకురాలు అలుగు వర్షిణి

సిరిసిల్ల కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న జౌళి శాఖ సంచాలకురాలు వర్షిణి

రాజన్న సిరిసిల్ల కలెక్టరేట్, మార్చి 16: చేనేత కార్మికులకు అవకాశాల మేరకే ప్రభుత్వం ఆర్డర్లు ఇస్తుందని, పూర్తిగా సర్కారు మీదే ఆధారపడొద్దని చేనేత జౌళి శాఖ సంచాలకురాలు అలుగు వర్షిణి సూచించారు. సిరిసిల్ల లోని చేనేత కార్మికులు, ఆసాములు ప్రైవేటు వస్త్ర పరిశ్రమకు సంబంధించిన ఆర్డర్ల సాధన దిశగా కృషి చేయాలని చెప్పారు. శనివారం నేత కార్మికుల సమస్యల పరిష్కారంపై రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో కలెక్టర్ అనురాగ్ జయంతితో కలిసి సంబంధిత కార్మిక సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అలుగు వర్షిణి మాట్లాడుతూ.. పరిశ్రమల మనుగడకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తున్నదని చెప్పారు. తమిళనాడు, సూరత్ వస్త్ర పరిశ్రమల వద్ద నుంచి ఆర్డర్లు సాధించే ప్రయత్నం చేయాలని సూచించారు. బకాయిలను సెప్టెంబర్ నాటికి అందజేస్తామని చెప్పారు. అనంతరం సిరిసిల్ల చేనేత కార్మిక సంఘం నాయకులు పలు డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.

నీటి కొరత నిజమే

మొదటిపేజీ తరువాయి...

ప్రణాళిక లేకుండా అడ్డగోలుగా వ్యవహరించిన కారణంగానే కొన్ని సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. వందరోజుల పాలన సంపూర్ణమైన సంతృప్తినిచ్చిందని అన్నారు.

మా పాలనకు రెఫరెండం

వచ్చే లోక్‌సభ ఎన్నికలు తమ ప్రభుత్వానికి రెఫరెండమని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ వంద రోజుల పాలనను చూసి ప్రజలు ఓటేయాలని పిలుపునిచ్చారు. తాము 11 స్థానాల్లో గెలిచే అవకాశాలున్నట్టు సర్వేలు తేల్చాయని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిని, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు వైబ్రెంట్ మాస్టర్ ప్లాన్ -2025ను రూపొందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో పదేండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండటం ఖాయమని అన్నారు. తామెవరిపైనా కక్షసాధింపు చర్యలకు పాల్పడబోమని, అలాగని అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లపై జ్యుడీషియల్ విచారణ చేయిస్తున్నామని, ఈ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఏపీలో ఎన్నికల ప్రచారంలో తాను పాల్గొంటానని తెలిపారు. రాష్ట్రంలో మిగతా సీట్లకు అభ్యర్థులను 19న ప్రకటిస్తామని చెప్పారు.

మోదీ.. ఈడీ కలిసే వచ్చారు

ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఎన్నికల స్టంట్ అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒక రోజు ముందు అరెస్టు చేయడం దేనికి సంకేతమో ప్రజలే అర్థం చేసుకోవాలని అన్నారు.ముందు ఈడీ వస్తుంది.. ఆ తర్వాత మోదీ వస్తారని ఇదివరకు అనుకునే వారిమని కానీ శుక్రవారం మోదీ, ఈడీ కలిసే రాష్ట్రానికి వచ్చారని అన్నారు. కాంగ్రెస్‌ను దొంగ దెబ్బ దెబ్బతీసేందుకే ఈ డ్రామాలని, ఈ డ్రామాలను కట్టిపెట్టి తెలంగాణకు మోదీ ఏం చేశారో చెప్పాలని సవాల్ చేశారు. కవిత అరెస్టు విషయంలో మోదీ, కేసీఆర్‌ల మౌనం వెనుక వ్యూహమేంటని సీఎం ప్రశ్నించారు.

అడ్వెంచర్లు చేస్తే పదవులిస్తాం..

కాంగ్రెస్‌లో ఉన్న వారిని వదిలి.. బీజేపీ నుంచి వచ్చి చేరిన జితేందర్‌రెడ్డికి రెండు పదవులివ్వడంపై అడిగిన ప్రశ్నకు రేవంత్‌రెడ్డి స్పందిస్తూ 'అడ్వెంచర్లు చేస్తే పదవులిస్తాం. అవసరాలను బట్టి క్రమక్రమంగా పదవులిస్తాం' అని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్లపై మాట్లాడుతూ.. మన రాష్ట్రానికి చెందిన కొన్ని సంస్థలు తమ పేర్లు వెల్లడించకుండా మీడియాకు ప్రకటనలిచ్చాయని ఆరోపించారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ,ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ నేత రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.

చిదంబరంతో భేటి

మాజీ కేంద్రమంత్రి చిదంబరంతో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భేటీ అయ్యారు. పార్లమెంట్ ఎన్నికలపై చర్చించినట్లు సమాచారం.

వ్యవసాయ మంత్రిని కలిసిన ఫ్రాన్స్ బృందం

హైదరాబాద్, మార్చి 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఫ్రాన్స్ హూఫర్ హెన్‌రిచ్ హెర్జ్ ఇనిస్టిట్యూట్‌కు చెందిన పరిశోధన బృందం శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వ్యవసాయానికి సంబంధించి పలు అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా పరిశోధన బృందానికి నేతృత్వం వహిస్తున్న ఇంటరాక్టీవ్ అండ్ కాంగ్నిటీవ్ సిస్టం హెడ్ డాక్టర్ సెబాస్టియన్ బాసీ, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ చిలగంటి ఏసీఆర్‌ఏటీ (ఎక్సలరేటింగ్ క్లైమేట్ రిసిలియంట్ అగ్రికల్చర్ ఇన్ తెలంగాణ) తెలంగాణ రైతాంగానికి, జీవావరణానికి కలిగే ప్రయోజనాలను మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. విపరీతమైన రసాయనిక ఎరువులు, పురుగుల మందుల వాడకంతోపాటు విచ్చల విడిగా నీటి వాడకం వల్ల నాణ్యమైన దిగుబడులు రావడం లేదని తెలిపారు. పూర్వికులు ఆచరించిన పద్ధతులు, నవీన సాంకేతికతను వాడుకుంటూ ముందుకు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. అలాంటి ప్రాజెక్టుల కోసం తెలంగాణ ప్రభుత్వం తన వంతు సహకారం అందిస్తుందని మంత్రి తెలిపారు.

ఏప్రిల్ 25 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

హైదరాబాద్ మార్చి 16 (నమస్తే తెలంగాణ) : ఓపెన్ స్కూల్ సొసైటీ వార్షిక పరీక్షలు ఏప్రిల్ 25 నుంచి నిర్వహించనున్నట్టు ఓపెన్ స్కూల్ సొసైటీ డైరెక్టర్ పీవీ శ్రీహరి తెలిపారు. ఏప్రిల్ 25న ప్రారంభమైన పరీక్షలు మే 2న ముగుస్తాయని వెల్లడించారు. ఇంటర్మీడియట్, పదోతరగతి విద్యార్థులకు సమాంతరంగా పరీక్షలు నిర్వహిస్తారు. ప్రాక్టికల్ పరీక్షలను మే 3 నుంచి 10 వరకు నిర్వహిస్తామని శ్రీహరి పేర్కొన్నారు. ఈ పరీక్షలకు ఇప్పటివరకు ఫీజు చెల్లించని విద్యార్థుల కోసం మరో అవకాశం ఇచ్చినట్టు తెలిపారు. పదోతరగతి విద్యార్థులు తత్కాల్‌కింద రూ.500, ఇంటర్ విద్యార్థులు రూ.1,000 ఆలస్య రుసుముతో ఈ నెల 18 నుంచి 21 వరకు పరీక్షఫీజు చెల్లించవచ్చని సూచించారు.

tifr TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH
(Autonomous Institution of the Department of Atomic Energy, Government of India)
Survey No.36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad - 500 046 Ph: 040-20203040 Website: www.tifrh.res.in

Extension of Due Date : Advt No.2024/02

Candidates may refer to the **Advt No.2024/02** published on 28th February 2024 for recruitment to the post of **"Project Scientific Officer(D)"** under EPIC Project–01(UR). It is to inform that the due date for submission of online applications is extended till **1st April 2024.** All other terms and conditions regarding age, qualifications, experience etc will remain same. For details about Advt. & application procedure candidates may visit **https://recruitment.tifrh.res.in/applicants/**

Administrative Officer

tifr TATA INSTITUTE OF FUNDAMENTAL RESEARCH
(Autonomous Institution of the Department of Atomic Energy, Government of India)
Survey No.36/P, Gopanpally Village, Serilingampally Mandal, Ranga Reddy District, Hyderabad 500046 Ph: 040-20203040 Website: www.tifrh.res.in

Advertisement No.2024/03

Applications are invited for the following post tenable at Hyderabad. Please visit our website for application details and prescribed requirements **https://recruitment.tifrh.res.in/applicants/**

S.I No	Name of the Post	Reservation						Age Below	TME
		UR	SC	ST	OBC	PwBD	EWS		
1.	Part Time Legal Consultant	1	-	-	-	-	-	40 Years as on Jan 01, 2024	Rs. 40,000/- per month

Online applications must be submitted on (or) before 6th April 2024 and applications by post must reach to the Administrative Officer, Tata Institute of Fundamental Research, Survey No.36/P, Gopanapally Village, SerilingampallyMandal, Ranga Reddy District, Hyderabad- 500046 on (or) before 6th April 2024. Applicants who are required to send the applications by post must super scribe the post applied for, advertisement no. on the envelope.
The format of the application is as prescribed for online applications.

Sd/- Administrative Officer

కళ్యాణమస్తు
..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో
రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy, Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O.: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O.: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439
రెడ్డి స్పెషల్

వధువు కావలెను
★రెడ్డి:28 Yrs, 5'11", B.Tech, MS, Software, USA, 140K PA, H1B, Full Time Job, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి:28 Yrs, 5'10", B.Tech, (Bits Pilani), Sr. Software Engg., 28 Lakhs P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి:27 Yrs, 5'8", B.E, MS, Software Australia, 100K PA గల Well Settled వరునికి తగిన వధువు కావలెను. 7207930999
★రెడ్డి:29 Yrs, 5'10", MBBS, MD (General Medicine) Doctor గల వరునికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి:29 Yrs, 5'8", Sr. Verification Engg, Hyd, 30 Lakhs P/A, 10 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9701960229
★రెడ్డి:29 Yrs, 5'8", B.Tech, MS, Sales Force Developer , Canada, 150K P/A (PR Holder) గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599
★రెడ్డి:30 Yrs, 5'8", B.Tech, MS, Software, USA, (I-140), Full Time Job, 150K P/A, 12 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888
★రెడ్డి:27 Yrs, 5'9", B.Tech Software Wipro, 14 Lakhs P/A గల Well Settled వరుడికి తగిన వధువు కావలెను. 7207930999
★రెడ్డి:29 Yrs, 6Ft, B.Tech, Own, Business, 5 Lakhs P/M, 50 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777
★రెడ్డి:27 Yrs, 5'7" B.Tech, Software, Hyd, 1.20 Lakhs P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888

వరుడు కావలెను
★రెడ్డి:28 Yrs, 5'4", B.Tech , MS, Software, USA, 200K P/A, H1B, 10 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి:26 Yrs, 5'5", M.Tech (IIIT), Software, 8 Lakhs P/A, 5 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి:27 Yrs, 5'4", B.E, MBA, (IIM), Manager, 32 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:33 Yrs, 5'5", M.Tech, Sr. Software Engg. 21 Lakhs P/A, గల Well Settled వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777
★రెడ్డి:27 Yrs, 5'5", MBBS MS Doctor, 2 Lakhs P/M గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229
★రెడ్డి:29 Yrs, 5'4", M.Tech, (IIT), MS, USA, Software, 150K P/A, H1-B గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888
★రెడ్డి:28 Yrs, 5'3", PG, MS, Software, Canada, 2 Lakhs P/M, Well Settled గల వధువుకు తగిన వరుడు కావలెను. 7207930999
★రెడ్డి: 25 Yrs, 5'4", B.Tech, MS, Software, UK, 100K PA గల Well Settled వధువుకి తగిన వరుడు కావలెను. 9030315599
★రెడ్డి:30 Yrs, 5'5", B.Tech, MS, Software, USA, 200K P/A, 4 Cr. ప్రాపర్టీ గల వధువుకు తగిన వరుడు కావలెను. (Motati Reddy) 9248064777
★రెడ్డి:28 Yrs, 5'5", B.Tech, MS, Software, USA, 154 K P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888

మన ముదిరాజ్ మ్యాట్రిమోని.Com

Bhumaiah

ముదిరాజ్ వధూవరుల వివాహ పరిచయ వేదిక మార్చి 31 (ఆదివారం) సీతాఫల్‌మండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్, సురేష్ థియేటర్ ఎదురుగా, సీతాఫల్‌మండి, సికింద్రాబాద్ నందు నిర్వహించబడును.
రిజిస్ట్రేషన్ ఫీజు: 500/-
Ph: 9985555136/9985555036/9014342767
www.manamudirajmatrimony.com

కళ్యాణ వేదికలు
★ T.Bhoom Reddy Marriage Bureau for Local, Abroad Matches. Cont: H-13/1, Near Ahobilamutt, D.D.Colony, Hyd. Ph: 040-27425273, 8790123939, 9347225273

వధువు కావలెను
★ రెడ్డి/లేట్ మ్య